ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

వార్త మిత్ర

బుధవారం,
సెప్టెంబరు 7, 2022

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-

సైకిల్ ట్రాక్ పర్యావరణహితం

ఓఆర్ఆర్ వెంట 23 కి.మీ మేర ట్రాక్..

రెండో దశలో గండిపేట చుట్టూరా ఏర్పాటు

అంతర్జాతీయ సైక్లింగ్ టోర్నీకి అనుకూలం

275 ఎకరాల్లో వీకెండ్ విడిది: కేటీఆర్

నార్సింగి : "రంగారెడ్డి జిల్లాలోని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, అనంతగిరి ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెంట సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నాం. పర్యావరణహితంగా ఉండేలా తొలిదశలో మెహిదీపట్నం అప్పా జంక్షన్ నుంచి నానక్‌రాంగూడ, నార్సింగ్ నుంచి కొల్లూరు వరకు 23 కిలోమీటర్ల మేర సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్ పనులను చేపడుతున్నాం. రెండో దశలో గండిపేట చుట్టూరా పీపీపీ పద్ధతిలో 46 కిలోమీటర్ల మేర సైకిల్ ట్రాక్‌తోపాటు రిసార్ట్‌లు ఏర్పాటు చేస్తాం" అని మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట రూ.88 కోట్లతో చేపడుతున్న తొలిదశ సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్ పనులకు మంగళవారం నగర శివారులోని కోకాపేట వద్ద మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాసగౌడ్, ఎంపీ రంజిత్‌రెడ్డిలతో కలిసి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆరు నెలల కిందట ఓ మిత్రుడు సౌత్ కొరియాలో సైక్లింగ్ ట్రాక్ ఉందని, హైవే మధ్యలో సోలార్ ప్యానళ్లతో కట్టారని, హైదరాబాద్‌లోనూ ఏర్పాటు చేస్తే బా గుంటుందని సూచించారని తెలిపారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. దానికి అనుగుణంగా హెచ్ఎండీఏ అధికారులను సౌత్ కొరియా, దుబాయికి పంపామని, ఆయా ప్రాంతాల్లోని సైకిల్ ట్రాక్ ఏర్పాటు వ్యవస్థపై అధ్యయనం చేశారని తెలిపారు. ఆ తర్వాత అధికారులతో చర్చించి హైదరాబాద్‌కు మణిహారంగా ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వెంట సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చే యాలని సంకల్పించామన్నారు. 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వెంట విస్తృతమైన పురోగతి, పట్టణీకరణ జరుగుతోందని, దానికి తగినట్లుగా ఏర్పాటయ్యే సైకిల్ ట్రాక్ స్థానికంగా ఉండే యువకులు, ఐటీ రంగాల్లో పనిచేసే వారందరికీ ఎంతో ఉపయోగపడుతుందని చె ప్పారు. కొవిడ్ తర్వాత అందరికీ ఫిజికల్ ఫిట్‌నెసపై ఆసక్తి పెరిగిందన్నారు. అందరినీ ఉత్సాహపరిచేలా భారత్‌లో తొలిసారిగా సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్‌కు శ్రీకారం చుట్టామని తెలిపారు.

రాబోయే వేసవిలోపు పనులు పూర్తి

భవిష్యత్‌లో అంతర్జాతీయ సైక్లింగ్ టోర్నీ నిర్వహించేందుకు అనుకూలంగా ఉండేలా ఈ సైకిల్ ట్రాక్‌ను నిర్మిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పనుల్లో ఎప్పుడు పూర్తవుతాయో చెప్పలేం.. కానీ, సైకిల్ ట్రాక్ పనులను వేగంగా పూర్తి చేసి రా బోయే వేసవిలోపు నగరవాసులకు కానుకగా అందజేస్తామని హామీ ఇచ్చారు. సైకిల్ ట్రాక్‌పై ఏర్పాటు చేసే సోలార్ రూఫ్ ద్వారా 16 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. 23 కిలోమీటర్ల మేర ఫుడ్ కోర్టులు, సైకిల్ రిపేర్ స్టేషన్లు, రెంటల్ స్టేషన్లు, టాయిలెట్లు, ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలుంటాయని చెప్పారు. సైకి ల్ ట్రాక్‌లోకి బైక్‌లు, కార్లు రాకుండా బారికేడ్లు, గ్రీన్‌స్పేస్ ఉంటుందని వివరించారు. అనంతగిరిలోని 275 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వీకెండ్ విడిదిగా గడిపేందుకు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు. వికారాబాద్‌లోని కోటిపల్లి చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అన్ని జోన్లలోనూ సైకిల్ ట్రాక్‌లను ఏర్పాటు చే స్తామని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో ఉండాల్సిన విద్యార్థులు, ఉపాధ్యాయ నిష్పత్తిలో తెలంగాణ మెరుగైన స్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. 1-5వ తరగతి వరకు ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని చట్టం పేర్కొంటోందన్నారు. ఇటీవలే కేంద్ర గణాంకాల శాఖ విడుదలచేసిన నివేదిక ప్రకారం.. తెలంగాణలో ప్రతీ 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉందని తేలిందని పేర్కొన్నారు. బిహార్‌లో ఈ నిష్పత్తి అత్యధికంగా 57:1 ఉండగా, ఢిల్లీ, గుజరాత్, ఝార?ండ్, పశ్చిమ బెంగాల్‌లో 30కంటే ఎక్కువగా ఉందన్నారు. ప్రాథమిక విద్యలో తెలంగాణ స్థానం ఎంతో మెరుగ్గా ఉందని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచే 'భారత్ జోడో'

కన్యాకుమారి నుంచి శ్రీనగర్ దాకా రాహుల్ యాత్ర

చెన్నై : కాంగ్రెస్ పునరుజ్జీవానికి, ప్రజలతో తిరిగి మమేకం కావడానికి ఆ పార్టీ తలపెట్టిన 'భారత్ జోడో యాత్ర' బుధవారం తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రారంభం కానుంది. ఆ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ దీనికి శ్రీకారం చుట్టనున్నారు. శ్రీనగర్ వరకు మొత్తం 3,570 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్ర ఆసాంతం ఆయన స్వయంగా పాల్గొంటున్నారు. ఐదు నెలల పాటు 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల గుండా సాగే పాదయాత్రలో ఆయన వెంట 119 మంది సీనియర్ నేతలు నడుస్తారు. వీరంతా కన్యాకుమారి నుంచి శ్రీనగర్ వరకు రాహుల్ వెంటే ఉంటారు. రాహుల్ మంగళవారం రాత్రి ఢిల్లీ నుంచి విమానంలో చెన్నై చేరుకున్నారు. బుధవారం ఉదయం శ్రీపెరుంబుదూరులోని రాజీవ్‌గాంధీ స్మారక స్థలానికి చేరుకుని నివాళులర్పిస్తారు. అక్కడి నుండి కారులో తిరిగి చెన్నై వస్తారు. ఉదయం 11.45 గంటలకు విమానంలో తిరువనంతపురం చేరుకుని, అక్కడి నుండి హెలికాప్టర్లో కన్యాకుమారి చేరుకుని పాదయాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మిత్రపక్షం డీఎంకే అధినేత, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌తో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు అశోక్ గహ్లోత్, భూపేశ్ బఘేల్, ఆ పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు. ఈ సందర్భంగా రాహుల్ చేతికి ఖాదీ త్రివర్ణ పతాకాన్ని అందజేస్తారు. అనంతరం మహాత్మాగాంధీ మండపం వద్ద జరిగే కార్యక్రమంలో స్టాలిన్‌తోపాటు పాల్గొంటారు.

రైతులకు రూ.3 లక్షల రుణమాఫీ : రాహుల్ గాంధీ

అహ్మదాబాద్ : గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.3 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రకటించారు. వ్యవసాయ ఆధారిత, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువతకు 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. గుజరాత్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ సోమవారం రాష్ట్రంలో పర్యటించారు. బూత్ స్థాయి పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. అహ్మదాబాద్‌లో పరివర్తన్ సంకల్ప్ ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు.

ఏచూరిని కలిసిన బీహార్ సీఎం.. పీఎం పదవిపై నితీశ్ క్లారిటీ

న్యూఢిల్లీ: బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఆయన ఇవాళ సీపీఎం నేత సీతారాం ఏచూరిని కలిశారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా పోటీ చేస్తారా అని అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఆ పోస్టును నేను కోరుకోవడం లేదని, నాకు ప్రధాని కావాలన్న ఆశ లేదని నితీశ్ అన్నారు. సీపీఎం తాము కలిసే ఉన్నామని, అందుకే ఇక్కడకు వచ్చినట్లు ఆయన చెప్పారు. విభిన్న పార్టీలు ఒకే దగ్గరకు వస్తే అది పెద్ద విషయం అవుతుందని ఆయన అన్నారు. లెఫ్ట్ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ ఒక దగ్గరకు వస్తే అది భారీ విషయం అవుతుందని నితీశ్ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నితీశ్ పలు పార్టీ నేతల్ని కలుస్తున్నారు. రాహుల్‌ను కలిసిన నితీశ్.. బీహార్‌లో తమకు సపోర్ట్ ఇచ్చినందుకు కాంగ్రెస్ నేతకు థ్యాంక్స్ తెలిపారు. ఢిల్లీ టూర్‌లో కర్నాటక మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామిని కూడా నితీశ్ కలిశారు. 2024 ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా నితీశ్ ఉంటారన్న ఊహాగానాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ అంశం ప్రాచుర్యం సంతరించుకున్నది.

బ్రిటన్ ప్రధానిగా ట్రస్

లండన్/న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: బ్రిటన్ తదుపరి ప్రధాన మంత్రిగా 47 ఏళ్ల లిజ్ ట్రస్ ఎంపికయ్యారు. ఆరు వారాలుగా సాగిన కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వ పోటీలో.. ట్రస్, భారత సంతతికి చెందిన రిషి సునాక్ హోరాహోరీ తలపడ్డ విషయం తెలిసిందే. తొలుత కన్జర్వేటివ్ పార్టీ టోరీ ఎంపీల మద్దతు సునాక్‌కే ఉన్నా.. క్రమంగా ట్రస్ పైచేయి సాధించారు. 1.72 లక్షల మంది టోరీ సభ్యులు ఆన్‌లైన్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా కన్జర్వేటివ్ నేత ఎన్నికలో ఓట్లు వేయగా.. వాటిల్లో 654 చెల్లుబాటు కాలేదు.

హిందువుల పండుగలంటే ఇంత చులకనా..?

వాళ్లు కాజూ, పిస్తా, బాదం అడుగుతున్నారా
సర్కారుకు చేతగాకపోతే గణేశ్ నిమజ్జనం మేమే చేస్తాం
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫైర్

హైదరాబాద్ : "హిందువుల పండుగలంటే ఇంత చులకనా? వాళ్లేమైనా కాజూ, పిస్తా, బాదం అడుగుతున్నారా..? హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. మీకు చేతగాకపోతే చెప్పండి.. మేం చేస్తాం" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తేల్చిచెప్పారు. గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వెనుక మతలబు ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని.. అదే కోర్టు ఉత్తర్వులను సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం వినాయక నిమజ్జనానికి ఆంక్షలు విధిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో బుధవారం నిరసనలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. కాగా, సంజయ్ బుధవారం హుస్సేన్ సాగర్‌ను సందర్శించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. తెలంగాణ పోరాట చరిత్రను తప్పుదోవ పట్టించే కుట్ర జరుగుతోందని సంజయ్ ఆరోపించారు. సెప్టెంబరు 17కు జాతీయ సమైక్యత దినోత్సవం పేరుతో కేసీఆర్ కొత్త భాష్యం చెబుతున్నారని విమర్శించారు. ఇబ్రహీంపట్నం ఆపరేషన్ల ఘటనకు సంబంధించి వైద్య శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని, ఆ శాఖ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలని సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలకు వైద్య శాఖ అడ్రసుగా మారిందని, ప్రగతిభవన్‌కు మూటలు మోసేవారిని ప్రభుత్వం వెనకేసుకొస్తోందని ధ్వజమెత్తారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్..
హైదరాబాద్‌లో ఈడీ దాడులు

హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు మంగళవారం దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని 32 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఢిల్లీ సహా.. హైదరాబాద్, ముంబై, గురుగ్రామ్, లఖ్‌నవూ, హరియాణా తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలు కొనసాగాయి. హైదరాబాద్‌లోని ఆరు చోట్ల సోదాలు జరిగాయి. కోకాపేటలోని ఈడెన్‌గ్రీన్ గేటెడ్ కమ్యూనిటీ టౌన్‌షిపలోని.. ఇండోర్ స్పిరిట్స్ అధినేత రామచంద్ర పిళ్లై ఇంట్లో ఎనిమిది మంది ఈడీ అధికారులు జరిపిన తనిఖీల్లో కొన్ని కీలక పత్రాలు లభ్యమైనట్లు తెలిసింది. పిళ్లై స్వస్థలం కేరళ కాగా.. బెంగళూరులో వ్యాపారాలున్నాయి. ఈయన పేరిట రాబిన్ డిస్టిలరీ అనే కంపెనీ రిజిస్టర్ అయ్యి ఉంది. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస(ఆర్వోసీ)లో వివరాలు సేకరించిన ఈడీ అధికారులు సికింద్రాబాద్‌లోని ఆ చిరునామాకు వెళ్లగా.. అక్కడ ఓ బ్యూటీ పార్లర్ కొనసాగుతున్నట్లు గుర్తించారు.

మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బరాజ్ ప్రారంభం.. నెరవేరిన దశాబ్దాల స్వప్నం

నెల్లూరు : జిల్లావాసుల దశాబ్దాల స్వప్నం నెరవేరింది. జిల్లాలో పెన్నా నదిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బరాజ్‌ను ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే, సంగం బరాజ్ వంతెనను కూడా ప్రారంభించారు. బరాజ్ వద్ద ఏర్పాటుచేసిన వైఎస్సార్, గౌతమ్‌రెడ్డిల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ బరాజ్ ప్రారంభంతో దాదాపు 3.85 లక్షల ఎకరాలను సాగు నీరు అందనున్నది. నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్న సీఎం జగన్.. ఇవాళ ఉదయం మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బరాజ్‌ను ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపాటి కుటుంబసభ్యులు, పలువురు జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య జగన్ కొబ్బరికాయ కొట్టి బరాజ్‌ను ప్రారంభించారు. అనంతరం పెన్నానదికి హారతినిచ్చారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా 2006 మే 28న సంగం బరాజ్ పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2008 లో పనులు ప్రారంభమై.. శరవేగంగా కొనసాగిన పనులు వైఎస్సార్ హఠాన్మరణంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

పోలీసు ఉద్యోగాలకు ఫిజికల్ ఈవెంట్స్‌లో శిక్షణ ప్రారంభించిను- నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఎన్ బి ఆర్ ఫౌండేషన్ మరియు మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీసు వారు సంయుక్తంగా పోలీస్ శాఖలో ఒసేయ్ మరియు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ ఇచ్చిన అనంతరం ఫిజికల్ ఈవెంట్స్ (దేహదారుఢ్య పరీక్ష) కు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మిర్యాలగూడ పట్టణ టు టౌన్ సిఐ నిగిడాల సురేష్ లు కలిసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ లో అనుభవం గల వ్యాయామ ఉపాధ్యాయుల తో శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశామని ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 7:30 గంటల వరకు ఈవెంట్ లో అనుభవం గల వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు అని అన్నారు రువ్వ కోటేష్, ఎంఈవో బాలాజీ నాయక్, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు యాదవ్, బి వెంకట రత్నం రావూరి శీను, కుర్ర కృష్ణ లచ్చి రెడ్డి, ఘంట శ్రావణ్ రెడ్డి, జవహర్, శ్రీనివాస్ నాయుడు ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ : మల్లాపూర్ మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పాత వాడ మాదిగ సంఘం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్ పి టి సి ఆకుతోట రాజేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్ పి టి సి ఆకుతోట రాజేష్, కొత్తూరి రవి దాస్,నూతిపెల్లి రాజం,బండారి రమేష్,ఆకుతోట నర్సయ్య,కాశవత్తుల భుచ్చయ్య,కొత్తూరు శేఖర్, ఎర్ర భూమయ్య ,బదినపల్లి ప్రేమ్ కోడూరి బిక్షపతి, ఆకుతోట భరత్,తెడ్డు నరేష్,ఆకుతోట రంజిత్, ఆకుతోట వినోద్, నూతిపల్లి అశోక్,చింతకుంట శేఖర్, మాట్ల ఆంజనేయులు,మాట్ల దినేష్, మాట్ల రాజేష్, కొమ్ము ప్రభాకర్,అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఉమెన్స్ గురుకుల కాలేజీలో స్వచ్ఛ సర్వేక్షన్ కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్

కోరుట్ల సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ గురుకుల కాలేజీలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా కోరుట్ల మున్సిపల్ సిబ్బందితో కాలేజీలోని పిచ్చి మొక్కలను మరియు చెత్తను తీయించి బ్లీచింగ్ తో కాలేజీని పరిశుభ్రం చేయించిన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్,అనంతరం చైర్పర్సన్ అన్నం లావణ్య విద్యార్థులతో మాట్లాడుతూ కాలేజీను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఉండటం ప్రతి ఒక్క విద్యార్థి యొక్క బాధ్యతగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, మరియు లెక్చరర్స్, స్టాఫ్, విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడ ను జిల్లాగా ప్రకటించాలని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష

మిర్యాలగూడ వార్త మిర్రర్ :అన్ని రకాలుగా అర్హతలు ఉన్న మిర్యాలగూడ ను వెంటనే జిల్లాగా ప్రకటించాలని మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం స్థానిక సాగర్ రోడ్ లోగల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ముందు అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాడి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిర్యాలగూడ ప్రకటించక పోవడం దురదృష్టకరమని తక్షణమే స్పందించి అన్ని రకాలుగా అర్హతలు ఉన్న మిర్యాలగూడెం జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కొరకు భవిష్యత్ కార్యాచరణ కోసం సంపూర్ణ విశ్లేషణ చేసి ఉద్యమ కార్యచరణ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు, కాంగ్రెస్ ,తెలుగుదేశం, బి ఎల్ ఎఫ్, ఫార్వర్డ్ బ్లాక్, విద్యార్థి, యువజన సంఘాలు, ఎమ్మార్పీఎస్ మాల మహానాడు సంఘం బీసీ సంఘాలు జేఏసీ ఉద్యోగ సంఘాలు రజక సంఘం సంఘం తదితర సంఘాలు పాల్గొన్నాయి.

అంబేద్కర్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా సర్పంచ్ దారిశెట్టి రాజేష్

కోరుట్ల సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ : కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ వారు గణపతి వద్ద నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, అలాగే ఈ సందర్భంగా రాజేష్,గణపతికి చందా ఉపాకంగా 5000/- రూపాయలు విరాళాగా ఇవ్వడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అంజయ్య గారు, ఉప సర్పంచ్ రాకేష్ , పి ఏ ఎస్ ఎస్ చైర్మన్ ఆది రెడ్డి, పైడిమడుగు ఎంపీటీసీ గోపాల్ అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు,వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా రెండవ రోజు స్వచ్ఛ గురుకులం కార్యక్రమం

కోరుట్ల సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణం లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో వారం రోజుల పాటు జరిగే స్వచ్ఛ గురుకులం కార్యక్రమం రెండవ రోజు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య పాల్గొని విద్యార్థులు,అధ్యాపకులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. విద్యార్థులు,అధ్యాపకులు కలిసి కళాశాల పరిసరాలను, వసతి గదులను,ల్యాబులను శుభ్రపరిచారని ,స్వచ్ఛ గురుకులం లో భాగంగా అధ్యాపకుల,విద్యార్థుల కృషి కొనియాడదగిందంటూ ప్రిన్సిపాల్ డా.గోలి శ్రీలత, తెలియజేసారు ముందు రోజుల్లో కూడా కార్యక్రమం విజయవంతం చేస్తామని చెప్పుకొచ్చారు.

తెలకపల్లిలో మాజీ మంత్రి పర్యటన

తెలకపల్లి వార్త మిర్రర్ : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రములో కాంగ్రెస్ సీనియర్ నేత అయినటువంటి మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి పర్యటించారు గ్రామములో వివిధ సమస్యల గూర్చి తెలుసుకున్నారు అనంతరం ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు కూలీ మృతి చెందిన కుటుంబాన్ని పరమర్శించారు అనంతరము నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే 10000 వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అనంతరం ర్ ఎం పి డాక్టర్ పర్వతాచారి మృతి చెందిన విషయము తెలుసుకున్న నాగం జనార్దన్ రెడ్డి గారు పర్వతాచారి బౌతికాయనికి పూల మాల వేసి నివాళులర్పించారు కుటుంబానికి 5000 వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు తెలకపల్లి మండల సర్పంచ్ సురేఖ బలాగౌడ్ వార్డు మెంబర్లు రాముడు .స్వామి .నాయకులు లక్మాన్ .పరమేష్ .బోగరాజు రాముడు .మల్లేష్. శివ.బోగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు

మునుగోడు ఉప ఎన్నికల్లో బిసి రాజ్యాధికార సాధన సమితి ముందడుగు

యాదాద్రి జిల్లా కన్వీనర్ గొల్లూరి గణేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలు బీసీలకు అవకాశం ఇవ్వకపోవడంతో బీసీలకు ఇచ్చే అవకాశాలు లేవకపోవడంతో. బీసీ రాజ్యాధికార సాధన సమితి ఒక్క అడుగు ముందుకేసింది. బీసీలకు అవకాశం ఇస్తారా! మునుగోడు లో ఉనికి కోల్పోతారా! అనే నినాదంతో ఎన్నో సెమినార్లు బీసీల సమావేశాలు మునుగోడులో ఏర్పాటు చేస్తూ అవసరమైతే. మునుగోడు ఎన్నికల్లో బీసీని నిలబెట్టాలని. అనే ప్రయత్నంతో ముందడుగు వేసిన బిసి రాజ్యాధికార సాధన సమితి ముందడుగు వేస్తుంది. ఈ విషయం తెలుసుకున్న ప్రధాన పార్టీల గుండెల్లో గుబులు పుట్టింది. ! ఈ విషయంపైనే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ ! కొత్తగా సర్వేలు మొదలుపెట్టింది బిసి నినాదాన్ని బీసీ యువతని యువజన సంఘాలను ఐక్యమత్యం చేస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్న బిసి రాజ్యాధికార సాధన సమితి కే ప్రధాన పార్టీలు భయపడుతున్నాయని చెప్పుకోవచ్చు ప్రధాన పార్టీలు బీసీని నిలబెట్టాలని ఆలోచన తెలుస్తున వి. బీసీ రాజ్యాధికార సాధన సమితి పోరాట ప్రతిమ బీసీల ఐక్యమత్యం కోసం చేసిన కృషి ఫలిస్తుందని మునుగోడు నియోజకవర్గం ప్రజలు అనుకుంటున్నారు.

- బిసి రాజ్యాధికార సాధన సమితి. యాదాద్రి జిల్లా కన్వీనర్ గణేష్ సాగర్

వినాయక నవరాత్రులలో భాగంగా స్వామివారికి కుంకుమ పూజ

కోరుట్ల సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలో ని 21వ వార్డులో స్నేహశీలి ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఈరోజు స్వామివారికి కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మంగళ హారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం స్నేహశీలి ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు కడ కుంట్ల గంగాధర్ మాట్లాడుతూ కొబ్బరి కాయలతో వినాయకుని తయారుచేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్నాం దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన స్నేహశీలి ఫ్రెండ్స్ యూత్ ఇట్టి కార్యక్రమంలో మహిళా భక్తులు యూత్ సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్ ఎస్ ఎస్. కార్యాకర్త మృతి

తెలకపల్లి వార్త మిర్రర్ : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో ఆర్ ఎం పి డాక్టర్ గా పనిచేస్తునటువంటి ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త డాక్టర్ పర్వత చారి గుండె పోటుతో మృతి చెందారు విషయము తెలుసుకున్న నాగర్ కర్నూలు అసెంబ్లీ బి జె పి ఇంచార్జీ దిలీపాచారి సంఘటన స్థలానికి చేరుకొని పర్వత చారి బౌతికాయనికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలీ మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబానికి 5000 వెయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు తెలకపల్లి మండల అధ్యక్షుడు మన్నొజి నరేంద్ర చారి జిల్లా సీతాన్ మొఛా అధ్యక్షులు రమణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్ రెడ్డి సీనియర్ నాయకులు ఎత్తపు రవి .రాజేష్ గౌడు .బి జె వై ఎం మండల అధ్యక్షుడు అతినారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా మద్యం తాగి వాహనాలు నడిపిన కఠిన శిక్షలు వేస్తాం

హయత్ నగర్ మెజిస్ట్రేట్ సుజాత

హయత్ నగర్ వార్త మిర్రర్ : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ రంగారెడ్డి జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అత్తారింటి వారి ఆధ్వర్యంలో. రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడుపుట ప్రమాదకరమని ప్రతి కుటుంబంలో యజమానిగా ఉంటూ మీ కుటుంబ పోషణ విషయంలో మీరు చేసే ప్రతి పనిలో రోడ్డుపై బయలుదేరుతున్నప్పుడు సిగ్నల్ లు పాటించాలి మద్యం తాగి వాహనం నడపకూడదు రోడ్డు ప్రమాదాలకు జాగ్రత్తలు పాటించాలని హయత్ నగర్. కోర్టులో సందేశం ఇస్తున్న అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది రామ్మోహన్ సాగర్ తెలిపారు ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ సుజాత మాట్లాడుతూ. మద్యం తాగి వాహనాలు వాహనాలు నడిపితే. సిగ్నల్ లు పాటించకుండా వాహనాలు నడిపిన తీవ్రంగా శిక్షలు విధిస్తామని అన్నారు. అనంతరం హయత్ నగర్ ప్రధాన కూడల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

44వ రోజుకు చేరుకున్న విఆర్ఏ దీక్ష

తెలకపల్లి వార్త మిర్రర్ : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రములో వి అర్ ఏ దీక్ష 44 వ రోజుకు చేరుకుంది దీక్ష లో భాగంగా వి ఆర్ ఏ లు మాట్లాడుతూ మా డిమాండ్ లు.1)వి ఆర్ ఏ పే స్కెల్ పెంచాలని 2) అరుహులకు ప్రమోషన్లు ఇవాలి 3)వారసులకు ఉద్యోగము కల్పించాలి అని ప్రభుత్వ నికి మండల జె ఏ సి చెర్మెన్ అశోక్ కో చెర్మెన్ ఇబ్రహీం జిల్లా జె ఏ సి చెర్మెన్ ఆర్ విజయ్ జిల్లా సెక్రెటరీ జర్రల్ కె ఆంజనేయులు మిగతా వి ఆర్ ఏ లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

మేళ్ళచెర్వు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా సాధం సత్యనారాయణ

హుజూర్ నగర్ సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా మేళ్ళచెర్వు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా..మేళ్ళచెర్వు మండలం రేవూరు గ్రామానికి చెందిన సాధం సత్యనారాయణ నియమితులయ్యారు.టిపిసిసి మాజీ అధ్యక్షులు ,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు..హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరాభవన్ లో జరిగిన కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ నియామక పత్రం అందజేశారు.ఈసందర్భంగా నియోజకర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ ఎదుగుదలలో యువత కృషి చాలా గొప్పదని, కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టే దిశగా ముందుకు సాగుతూ.. ప్రజానీకాన్ని చైతన్య పరచాలని వెల్లడించారు.పార్టీలో ఉన్నత స్థానంలో ఉన్న నేతలు విద్యార్థి, యూత్ స్థాయినుండి వచ్చిన వారేనని తెలిపారు.మేళ్ళచెర్వు మండల నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధం సత్యనారాయణ మాట్లాడుతు.మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు బైరు శైలేందర్ గౌడ్ కి,కుక్కడపు మహేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము,యూత్ కాంగ్రెస్ నాయకులు,కస్తాల రవీందర్,మంద నాగరాజు,కందుకూరి రాము తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఆశీస్సులతో ప్రజలంతా సుభీక్షంగా ఉండాలి

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఓజో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిల్లుట్ల రఘు

హుజూర్నగర్ సెప్టెంబర్ 6 వార్త ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం శీత తండా గ్రామ పంచాయితీ పరిధిలో నీ లుంబా తాండ గ్రామంలో అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి గ్రామం లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ... విఘ్నాలు తొలగించే వినాయకుడికి నవరాత్రుల సందర్భంగా ప్రజలంతా భక్తి శ్రద్ధలతో పూజలు చేయడం కుల మతాలకు అతీతంగా గణపతి నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించడం మంచి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం అభినందనీయమని ఆదిదేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుభీక్షంగా ఉండాలని విఘ్నాలను తొలగించి విజయాలను కలిగించాలని కోరారు. నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ ఇంచార్జ్ కుక్కల వెంకన్న, ఓజో ఫౌండేషన్ సభ్యులు, గణేష్ యూత్ కమిటి సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు భక్తులు పాల్గొన్నారు

కోరుట్ల బంద్ ప్రశాంతం స్వచ్ఛందంగా పాల్గొన్న వ్యాపారస్తులు,పట్టణ ప్రజలు

కోరుట్ల సెప్టెంబర్ 6 వార్త మిర్రర్ బిజెపి పార్టీకి చెందిన గోషామహల్, భాగ్యనగరం ఎమ్మెల్యేరాజా సింగ్ పై పిడి యాక్ట్ పెట్టి, జైలుకు పంపినందున రాజా సింగ్ కి మద్దతుగా కోరుట్ల పట్టణంలోని హిందూ ఐక్య వేదిక ద్వారా మంగళవారం రోజున కోరుట్ల బంద్ కు పిలుపునిచ్చారు.ఈ బంద్ లో స్వచ్ఛందంగా పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు పాల్గొని బంద్ పాటించారు.హిందూ ఐక్య వేదిక పిలుపు ఇచ్చిన బంధ్ కు బిజెపి పార్టీ కి ఎటువంటి సంబంధం లేదని బిజెపి నాయకులు తెలిపారు. కోరుట్ల పట్టణ చెందిన బిజెపి నాయకులను ముందస్తు ఆరెస్ట్ చేయడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. టీఆర్ఎస్ మంత్రులు గానీ ఎమ్మెల్యే గాని మరియు ఇతర తెరాసా నాయకులు పర్యటించే ప్రతీ సందర్భంలో నాయకుల అక్రమ అరెస్టు సర్వ సాధారణమైపోయిందని బిజెపి నాయకుడు కోరుట్ల పట్టణ అధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్ దుయ్యబట్టారు. నవరాత్రోత్సవాలు జరుగుతున్న తరుణంలో బిజెపి నాయకులు పండగలు జరుపుకోకుండా ఇలా రోజుల తరబడి నిర్బంధించడం సమంజసమో కాదని జిజేపి నాయకులు కోరుట్ల 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మాడవేణి నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సుధవేని మహేష్, బీజేవైఎం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రుద్ర విఘ్నేష్, ఎబివిపి దేశ్ ముఖ్ జీవన్ లు ఆరోపించారు.

మునుగోడు ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య సమావేశం

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గ ఉద్యోగుల సమాఖ్య,సమావేశం మంగళవారం ఎస్ ఎం ఆర్ కన్వెన్షన్ హాల్ లక్కారం లో ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కార్మికుల నాయకులు రాజిరెడ్డి రిటైర్డ్ ఉద్యోగులు,ప్రస్తుత పని చేస్తున్న ముఖ్య కార్యకర్తలు హాజరైనారు. ఈ సమావేశం ఏం వి చారి,అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం అజెండా లోని ముఖ్య అంశాలు మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య హడ్ హక్ కమిటి ఏర్పాటు చేయనైనది ఈ కమిటీకి సలహాదారుగా బి.జె.ఎం.రెడ్డి కన్వీనర్ కె.రాజిరెడ్డి కో.కన్వీనర్ ఏం వి చారి,ఇ.శంకరయ్య కోశాధికారి రాందాస్ చౌటుప్పల్ ప్రేమలత,రామదాసు.క్రిష్ణ యాదగిరి,రవీందర్ రెడ్డి, మునుగోడు సాగర్, సత్తయ్య నారాయణపురం గణం సర్సింహ్మ కురుమ,రమేష్,యాదయ్య గట్టుప్పల్ ఆంజనేయులు.రమేష్ మర్రిగూడ మోసిన్,యాదయ్య చండూరు వెంకన్న,రామకృష్ణ,నాంపల్లి రవీందర్ రెడ్డి రిటైర్ఉద్యోగులు నందీశ్వర్,భారతయ్య,అంజయ్య గా నియమించడం జరిగింది సెప్టెంబర్ 18 నాడు మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలనీ నిర్ణయించడం జరిగింది. ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయడానికి ఈ హడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో మండలాల వారిగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు జగన్ మోహన్ రెడ్డి,భరతయ్య,బుచ్చిరెడ్డి, దామోదర్,తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

గణనాధుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు

మునుగోడు.వార్త మిర్రర్ : గణనాధుని శుభాశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని మునుగోడు తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఆకాంక్షించారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మునుగోడు ఉపసర్పంచ్ పందుల పవిత్ర శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారు అని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు ఎంపీటీసీ బొడ్డు శ్రావణి కోఆప్షన్ మెంబర్ పాలకూరి నరసింహ గౌడ్ పందుల శ్రీను బొడ్డు నాగరాజు గౌడ్ పంచాయతీ కార్యదర్శి మురళి వార్డు సభ్యులు ఈద రాములు మిర్యాల మధుకర్ వట్టి కోటి సైదులు తదితరులు పాల్గొన్నారు

పండగలు జరుపుకోవడానికి కూడా ఇబ్బందులా?

ఆ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే.. బిజెపి రాష్ట్ర ఇంచార్జి తరుణ్ చూగ్

తరుణ్ చూగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర నేత కొలను శంకర్‌రెడ్డి

రంగారెడ్డి, వార్త మిర్రర్ : బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్ తో మాహేశ్వరం అసెంబ్లీ రాష్ట్ర నేత సింగల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మర్యాద రకంగా కలిశారు. , ఈ సందర్భంగా తరుణ్ చుగ్ ను శాలువాతో సన్మానించారు. తరున్ చుగ్ , శంకర్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా తరుణ్ చూగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం లోకి రావడం కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు సమిష్టిగా పార్టీ చేయాలన్నారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అందరూ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పండుగలను కూడా జరుపుకోవడానికి ఇబ్బందులకు గురి చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు, వచ్చేది బిజెపి ప్రభుత్వం అని అప్పుడు హిందువుల పండగలప్పుడు ఎలాంటి ఆటంకాలు ఉండవు అని అన్నాడు, పార్టీలో అందరికీ తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.

దళిత బంధు ద్వారా 10 లక్షల సొమ్ముని దళితులు రెట్టింపు చేయాలి సంపద సృష్టించాలి లబ్ధిక వృద్ధిని సాధించాలి

ఇదే కేసీఆర్ సంకల్పం స్వప్నం : టిఆర్ఎస్ నేత, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు ద్వారా దళితుల హృదయాల్లో కేసీఆర్ ఆరాధ్య దైవంగా మారారు దళిత బంధు ద్వారా మెరుగైన లాభదాయకమైన ఇష్టమైన వృత్తిని ఉపాధిగా యూనిటీగా ఎంచుకోమన్నారు టిఆర్ఎస్ నేత శ్రీనివాస్. ప్రభుత్వం అందజేస్తున్న దళిత బంధు పది లక్షల రూపాయలు దళితులు రెట్టింపు చేసుకోవాలి లబ్ధిదాయక వృద్ధిని సాధించాలి ఇదే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సంకల్పం స్వప్నం వాటిని నెర వేర్చేందుకు లబ్ధిదారులు అధికారులు కృషి చేయాలి దళిత బంధు పథకాన్ని విజయ వంతం చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు భువనగిరి టిఆర్ఎస్ నేత ఆర్ శ్రీనివాస్

టీచర్స్ డే

వార్త మిర్రర్. కోరుట్ల. సెప్టెంబర్ 6 : గ్లోబల్ హై స్కూల్, ఆధ్వర్యంలో టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా 4 వార్డ్ కౌన్సిలర్ సాబీర్, పిల్లలను ఉద్దే శించి మంచి విద్య ను అభ్యసించి ఉపాధ్యాయు ల గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఇట్టి టీచర్స్ డే కార్యక్రమ, డా "సర్వే పల్లి రాధా కృష్ణ జన్మ దినం గా, ఉపాధ్యాయుడి గా జీవితాన్ని ప్రారంభించి భారత రాష్ట్ర పతి గా మేధావి పొందడని గుర్తు చేసారు. మరియు ముఖ్య అతిథి గా అన్వార్ నీదిబి, పిల్లలను ఉద్దె శించి మంచి విద్య ను పొంది, దేశానికి సేవ చేయు మన్నారు. మరియు విద్యార్థులు క్రమశిక్షణ తో ముందు కు సాగాలన్నారు. విద్య తోనే జీవితాన్ని ఒక మంచి హోదా ని పొందుతారు. మరియు ఇట్టి కార్యక్రమనికి ముజాపర్, పిల్ల లను ఉద్దెశించి ఉపాధ్యాయులను, గౌరవించాలన్నారు. ఇంజనీర్, కాలెక్టర్, మంచి హోదాని పొందాలన్నారు. గ్లోబల్ స్కూల్, కారస్పాండెంట్, మరియు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు, పాల్గొని, ఇట్టి కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

సామనగర్ నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

వనస్థలిపురం నాయి బ్రాహ్మణ నేత. రాపర్తి రవీందర్ నాయిని.

వనస్థలిపురం వార్త మిర్రర్ : సామాన్ నగర్ నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు. ఉపాధ్యక్షులు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు

శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం

నారాయణపూర్ వార్త నిఘా ప్రతినిధి : నారాయణపూర్ మండల కేంద్రంలోని శాలివాహన కాలనీలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. విగ్రదాతగా బొడ్డు పెల్లి గాలయ్య –ఎల్లమ్మ దంపతులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమానికి దాతలుగా నిలిచినటువంటి కాలనీ వాసులకు శ్రీ గణనాధుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

సంగ్రామ యాత్ర సన్నాహక సమావేశం

దుండిగల్, వార్త మిర్రర్ : నాలుగో విడుత ప్రజాసంగ్రామ యాత్ర సన్నాహక సమావేశం, పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ నుండి అధ్యక్షులు మల్లేష్ యాదవ్,జిల్లా జీఎస్ విగ్నేష్, శ్యామ్ రావు కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డిలి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నాలుగో విడత ప్రజా సంగ్రామ యాత్ర సన్నాహక సమావేశం బోయినపల్లి లోని మేడ్చల్ అర్బన్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి ఆధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముఖ్ గంగిడి మనోహర్ రెడ్డి , సహ ప్రముఖ్ వీరేందర్ గౌడ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ , రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి పాల్గొని ప్రజాసంగ్రామ యాత్ర ఏర్పాట్లు, తదితర అంశాల గురించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ , ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్,లు కౌన్సిలర్లు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

సామాన్యుడిపై మోయలేని భారం

8 ఏళ్లలో నాలుగింతలు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు

యూపీఏ హయాంలో నిత్యవసర ధరల కట్టడానికి చర్యలు

సామాన్యుడి నడ్డి విరుస్తున్న బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం

నిత్యవసర వస్తువుల ధరల కట్టడికి నిరంతర పోరాటం చేయనున్న కాంగ్రెస్ పార్టీ

టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : పెట్రో ఉత్పత్తుల ధరలో ఇష్టా రీతిలో పెంచడం వల్ల సామాన్యుడిపై మోయలేని భారం పడుతుందని టిపిసిసి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఢిల్లీలో జరిగిన నిత్యవసర ధరల పెంపుకు నిరసనగా ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్, ఏ ఐ సిసి కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత తారీక్ అన్వర్ ను జక్కిడి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గం లోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే తెలంగాణ స్టార్ట్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో సైతం ప్రభాకర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... యూపీఏ ప్రభుత్వ హయాంలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ సిలెండర్ ధరలకు పోల్చి చూస్తే ఇప్పుడు మూడింతలు పెరిగాయని, కానీ సామాన్యుల తలసరి ఆదాయం మాత్రం పెరగలేదన్నారు. దీనితో అరకొర ఆదాయాన్ని అర్జించే సామాన్యుల జీవితాలు చిద్రమవుతున్నాయని జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, సామాన్యుల గురించి పట్టించుకోవడమే మానేసిందని విమర్శించారు. అదాని, అంబానీలకు దేశ సంపదను దోచుపెడుతూ సామాన్యుల నుంచి మాత్రం ముక్కు పిండి పన్నులను వసూలు చేయడమే కాకుండా, నిత్యవసర వస్తువులను అదుపు చేసేందుకు కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్ల బిజెపి ప్రభుత్వ హయాంలో సామాన్యుడు బ్రతుకు భారంగా మారిందన్న ఆయన, దేశంలో పేద, మధ్యతరగతి ప్రజలు హాయిగా జీవనం సాగించాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల ఏర్పాటు శరణ్యమని జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

భగ్గుమంటున్న ఇంధన ధరలు

ఇంధన ధరల భగభగలు పలు రంగాలను తీవ్ర ప్రభావితం చేస్తున్నాయని అన్నారు . ముఖ్యంగా ఉత్పాదక , రవాణా అవసరాలకు విరివిగా ఉపయోగించే డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం అనేక ఉత్పత్తులపై పడుతోందన్న ఆయన, పెరుగుతున్న పెట్రో ఉత్పత్తుల ధరలతో వ్యవసాయం , పారిశ్రామిక రంగాలు చితికిపోతున్నాయనీ ఆందోళన వ్యక్తం చేశారు . రవాణా రంగం కూడా ఢీలాపడుతోందని , దీనితో సామాన్యులపై తీవ్ర ప్రభావం పడుతుందని జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న పెట్రో ఉత్పత్తుల ధరల పెంపును, పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు నిరసనగా జరిగిన ధర్నాలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... 2014 లో కేంద్రంలో యూపీ ఏ ప్రభుత్వం మారింది . అదే సంవత్సరం అక్టోబర్ లో మోదీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. డీజిల్ ప్రభుత్వ నియంత్రణ నుండి తప్పించిందన్నారు . మొదట్లో పెట్రోలు , డీజిల్ ధరలు ప్రతి మూడు నెలలకు ఒకసారి మారుతూ ఉండేవనీ, కానీ జూన్ 15 , 2017 నుండి డైనమిక్ ఆయిల్ ప్రైస్ విధానాన్ని మోడీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని అన్నారు . దీంతో చమురు ధరలు రోజువారీగా హెచ్చుతగ్గులకు గురవుతూ వస్తున్నాయన్నారు. ఈ ఏడాది మార్చి 22 న పెట్రో ఉత్పత్తుల ధరల పెరుగుదల ప్రారంభమైన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు 16 రోజుల్లో 14 సార్లు పెరిగాయని జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు . రెండు వారాల వ్యవధిలో పెట్రోల్ , డీజిల్ ధర పది రుపాయల వరకు పెరిగాయన్నారు . మే 2014 లో బీజేపీ అధికారం చేపట్టినప్పుడు , పెట్రోల్ ఎక్సైజ్ సుంకం లీటరుకు రూ . 9.20 మరియు డీజిల్ పై లీటరుకు రూ . 3.46 మాత్రమే ఉందని , ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం పెట్రోల్ పై లీటరుకు రూ . 18.70 మరియు డీజిల్ పై రూ . 18.3 పెంచిందని జక్కిడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇది యూపీఏ ప్రభుత్వ హయాంలో కంటే 203 శాతం నుండి 531 శాతం ఎక్కువగా ఉన్నట్లు ఆయన తెలిపారు . 2014-15 సంవత్సరం నుండి 2021-22 సంవత్సరం వరకు ఎనిమిదేళ్ల మధ్య కాలంలో పెట్రోల్ , డీజిల్ పై పదే పదే పన్నులు పెంచుతూ ఎనిమిదేళ్లలో ప్రజల నుంచి రూ .26 లక్షల కోట్లు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వసూలు చేసిందని జక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ ఛార్జ్ షీట్‌తో టీఆర్ఎస్ బీజేపీలో వణుకు

ఇంటింటి ప్రచారంలో పాల్వాయి స్రవంతి

మునుగోడు. వార్త మిర్రర్ : అధికార బీజేపీ టీఆర్ఎస్ హామీల విఫలం పై కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీటు తో ఆయా పార్టీలలో వణుకు మొదలైందని ఏఐసిసి సభ్యురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని కిష్టాపురం పలివేల కోతులారం జక్కల వారి గూడెం రత్తి పల్లి గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తూ ప్రజలను నట్టేట ముంచుతున్నాయి అని ఆరోపించారు వ్యక్తిగత అవసరాల కోసమే తప్ప ప్రజల బాగోగుల కోసం రాజకీయ పార్టీలు ఆలోచించడం లేదని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా వీళ్ళు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత డిసిసి

అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాజీ ఎంపీపీ పోల గోని సత్యం సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్వాయి చెన్నారెడ్డి జాల వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం విశిష్టమైనది

మునుగాల రమణారెడ్డి

వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : మహమ్మదాబాద్ లో బెటాలియన్ యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన వినాయక మండపానికి గ్రామానికి చెందిన ఎన్నారై మునగాల రమణారెడ్డి వినాయకుని విగ్రహాన్ని అందజేయడమే కాకుండా, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అలాగే బొడ్రాయి వద్ద ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద నేడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మునగాల రమణారెడ్డి మాట్లాడుతూ... వినాయక విగ్రహాల మండప నిర్వహకులైన యువతలో భక్తి భావాన్ని పెంపొందించడానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో విశిష్టమైనదని, అందుకే వినాయక మండపాల వద్ద గ్రామంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బెటాలియన్ యూత్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేటీఎంకు షాక్, 59వేల ఎగువకు సెన్సెక్స్

ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. ఆరంభంలో పాజిటివ్ నోట్‌తో ఉన్న కీలకసూచీలు మిడ్‌సెషన్‌లో మరింత ఎగిసాయి. చివరికి సెన్సెక్స్ 442 పాయింట్లు ఎగిసి 59245 వద్ద, నిఫ్టీ 116 పాయింట్లు లాభపడి 17665 వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ సంకేతాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ దేశీయ మార్కెట్లు పాజిటివ్‌గా ముగిసాయి. సెన్సెక్స్ మళ్లీ 59 వేల స్థాయిని నిలబెట్టుకుంది. దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాల నార్జించాయి.

హిందాల్కో, జేఎస్‌డ?బ్ల్యూ స్టీల్, ఐటీసీ, సన్‌ఫార్మ, రిలయన్స్ టాప్ గెయినర్స్‌గా ఉన్నాయి. ఇంకా టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీగా లాభపడ్డాయి. అటు బజాజ్‌ఆటో, నెస్లే, బ్రిటానియా,ఐషర? మోటార్స్ నష్టపోయాయి. అటు డాలరు మారకంలో రూపాయి 79.84 వద్ద ఉంది.

పేటీఎంకు షాక్: మరోవైపు చైనా లోన్‌యాప్స్ కేసులో ఈడీ సోదాల నేపథ్యంలో చెల్లింపుల సంస్థ పేటీఎం భారీగా నష్ట పోయింది. ఇన్వెస్టర్ల అమ్మకాలతో దాదాపు 6 శాతం కుప్పకూలింది. చైనీస్ నియంత్రణలో ఉన్న కొన్ని ఇన్‌స్టంట్ యాప్ ఆధారిత లోన్ డిషింగ్ ఎంటిటీలపై మనీలాండరింగ్ కేసుకు సంబంధించి గతవారం పేటీఎం, రేజర్ పే, క్యాష్‌ఫ్రీ బెంగళూరులోని కార్యాలయాల్లో ఈడీ దాడులు చేసింది. దాదాపు 17 కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించింది ఈడీ.

పత్తి పంటలను పరిశీలించిన ఏడిఏ

మునుగోడు. వార్త మిర్రర్ : మండల పరిధిలోని వెల్మ కన్నె గ్రామంలో పత్తి పంటలను మంగళవారం వ్యవసాయ శాఖ ఏడిఏ డి ఎల్లయ్య పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంట పూత పిందె దశలో ఉందని రెండవ దశ పొటాషియం నత్రజని ఎరువులను సాలు వెంట వేసుకోవాలని రైతులకు సూచించారు తెల్ల దోమ పచ్చ దోమ పిండి నల్లి వంటి రసం పీల్చే పురుగులు కనిపించిన వెంటనే ఇమిడాక్లో ప్రైడ్ లేదా మోనోక్రోటోఫాస్ లను పిచికారి చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏ ఈ ఓ ఎస్ కె వహీద్ గ్రామ సర్పంచ్ చలమల వెంకటరెడ్డి గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ చలమల శ్రీనివాస్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

బిజెపి మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా

హైదరాబాద్, వార్త మిర్రర్ : పండగలను ప్రశాంతంగా, ప్రజలందరి మధ్య స్నేహ, సౌభ్రాతృత్వం ఉండేలా జరుపుకోవాలని బిజెపి మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా అన్నారు. చార్మినార్ పరిధిలోని కబూతర్ ఖానా లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆమె సందర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమీనా మాట్లాడుతూ హైదరాబాద్ నగరం అన్ని మతాలకు నిలయమని, ఇక్కడి ప్రజలు ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ అన్ని పండగలను ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వినయ్ సింగ్, నరేందర్, విక్కీ బాయ్, విష్ , సుమిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ప్రకటన

ఎస్‌బీఐ కార్డు యూజర్లకు గుడ్‌న్యూస్..

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ రానేవచ్చింది. త్వరలోనే సేల్ ఆరంభమవనుందని అమెజాన్ ప్రకటించింది. సేల్స్ తేదీని వెల్లడించకపోయినప్పటికీ 'అమెజాన్‌లో కొన్నామని ఇండియా చెబుతుంది' అంటూ ఓ ట్యాగ్‌లైన్ జత చేసింది. కాగా ఈ నెల చివరిలో ఫ్లిప్‌కార్ట్ బిగ్‌బిలియన్ డేస్ సమయంలో గ్రేట్ ఇండియన్ పెస్టివల్ సేల్ జరిగే అవకాశాలున్నాయి. అనేక ప్రొడక్టులపై కార్డ్ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, పలు కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణతోపాటు మరెన్నో ఆకర్షణీయ ఆఫర్లు ఉండబోతున్నాయని అమెజాన్ సంకేతాలిచ్చింది. ఈ మేరకు సోమవారం ఒక పోస్టర్‌ను విడుదల చేసింది.

ఎస్‌బీఐ కార్డ్ వినియోగదారులకు బంపరాఫర్..కాగా ఎప్పటిలాగానే ఈసారి కూడా అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు సాధారణ యూజర్ల కంటే ముందే డీల్స్ పొందొచ్చు. సేల్‌లో పలు కొత్త ప్రొడక్టుల ఆవిష్కరణలు ప్రైమ్ సబ్‌స్క్రైబర్లకే అందుబాటులోకి రానున్నాయి. ఇక బ్యాంక్ ఆఫర్ల విషయానికి వస్తే.. ఎస్‌బీఐతో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీంతో ఎస్‌బీఐ డెబిట్, క్రెడిట్ కార్డ్ వినియోగదారులు 10 శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ పొందొచ్చు. కాబట్టి ఈ సేల్‌లో ఏవైనా ప్రొడక్టులు కొనాలనుకునే ఎస్‌బీఐ వినియోగదారులు ఈ కార్డులను సిద్ధం చేసుకోవచ్చు. మరోవైపు వినియోగదారులు అదనంగా 10 శాతం క్యాష్‌బ్యాక్ ఆఫర్లు కూడా పొందొచ్చని అమెజాన్ ప్రకటించింది.

మీకు ఈ బ్యాంక్‌లో అకౌంట్ ఉందా?.. అయితే గుడ్‌న్యూస్..

ముంబై: బ్యాంకులు ఆఫర్ చేసే వడ్డీ రేట్లపైనే ఖాతాదారుల ఆర్థిక ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా మెరుగైన వడ్డీ రేట్ల కోసం ఖాతాదారులు ఎదురుచూస్తుంటారు. అలా ఎదురుచూస్తున్న ఆర్‌బీఎల్ బ్యాంక్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్ అందింది. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంచుతున్నట్టు ఆర్‌బీఎల్ బ్యాంక్ ప్రకటించింది. 0.25 శాతం నుంచి 1 శాతం వరకు పెంచినట్టు తెలిపింది. వడ్డీ రేట్ల పెంపు సెప్టెంబర్ 5, 2022(ఈ రోజు) నుంచే వర్తిస్తాయని స్పష్టం చేసింది. రూ.1 లక్ష వరకు సేవింగ్స్ అకౌంట్ బ్యాలెన్స్‌పై 4.25 శాతం వడ్డీ రేటు చెల్లించనుంది. రూ.1 లక్ష - రూ.10 లక్షల బ్యాలెన్స్‌పై 5.50 వడ్డీ రేటు ఆఫర్ చేయనున్నట్టు తెలిపింది. రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు డిపాజిట్‌పై 6 శాతం, రూ.25 లక్షల నుంచి రూ.5 కోట్ల మధ్య డిపాజిట్లపై 6.25 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేయనున్నట్టు ఆర్‌బీఎల్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకటన పేర్కొంది.

ఇక రూ.5 కోట్ల నుంచి రూ.7.5 కోట్ల మధ్య డిపాజిట్లపై వడ్డీ రేటు 5.75 శాతం నుంచి 6.25 శాతానికి పెంచినట్టు వివరించింది. కాగా రూ.7.5 కోట్ల నుంచి రూ.50 కోట్ల మధ్య డిపాజిట్ల వడ్డీ రేటును 5.75 శాతం నుంచి 6.10 శాతానికి పెంచినట్టు వివరించింది. పెద్ద మొత్తంలో డిపాజిట్లు అయిన రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్ల డిపాజిట్లపై 1 శాతం నుంచి 6 శాతం వరకు డిపాజిట్లు అందిస్తున్నట్టు పేర్కొంది. రూ.200 కోట్ల నుంచి రూ.250 కోట్ల డిపాజిట్లపై 1 శాతం నుంచి 4 శాతం వరకు తగ్గించినట్టు పేర్కొంది. కాగా డైలీ బ్యాలెన్స్ రూ.1 లక్ష కంటే ఎక్కువగా ఉంటే త్రైమాసికం ప్రతిపాదికన ప్రతిఏడాది జూన్ 30, సెప్టెంబర్ 30, డిసెంబర్ 31, మార్చి 31 తేదీల్లో వడ్డీ చెల్లించనున్నట్టు ఆర్బీఐ బ్యాంక్ వివరించింది.

పోకో ఎం5 వచ్చేసింది..

లాంచింగ్ ఆఫర్, ధర, ఫీచర్లు

ముంబై: పోకో మరో సరికొత్త స్మార్ట్‌ఫోన్‌ను తీసుకొచ్చింది. ఇండియాతోపాటు ప్రపంచ మార్కెట్లో పోకో ఎం5ని లాంచ్ చేసింది. పోకో ఎం 4 వీ4 సిరీస్ సక్సెసర్ కొన్ని అప్‌గ్రేడ్‌లతో దీన్నివిడుదల చేసింది.

భారతదేశంలో పోకో ఎం5 ధర, ఆఫర్

4జీబీ ర్యామ్, 64 జీబీస్టోరేజ్ ధర రూ.12,499

6 జీబీ ర్యామ్, 128 జీబీస్టోరేజ్ మోడల్ ధర రూ.14,499

ఎల్లో, ఐసీ బ్లూ , పవర్ బ్లాక్ మూడు రంగుల్లో ఇవి లభ్యం.

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో సెప్టెంబర్ 13న సేల్ షురూ కానుంది. అయితే పరిమిత కాలానికి విక్రయ ఆఫర్‌లను అందిస్తున్నట్లుపోకో తెలిపింది. రెండు వేరియంట్లపై రూ. 1500 తగ్గింపును అందిస్తోంది. అంటే వీటిని వరుసగా రూ. 10,999 ప్రారంభ ధరతో రూ. 12,999కి కొనుగోలు చేయవచ్చు.

నాశనం చేసింది బిజెపి ప్రభుత్వమే: సుర్వి యాదయ్య గౌడ్

చౌటుప్పల్, వార్త మిర్రర్: రోడ్ టాక్సీలను రెండు విడతలు మాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని. దేశంలో రవాణా రంగాన్ని నాశనం చేసింది బిజెపి ప్రభుత్వమే నాని తెలంగాణ స్టేట్ లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. దేశంలో సంవత్సరం కిందట నుంచి కరోనా వైరస్ ను ఎదుర్కొంటుంటే గుట్టుచప్పుడు కాకుండా కేంద్ర ప్రభుత్వం ఒకే నెలలో 20 సార్లు డీజిల్ ధరలు పెంచి లారీ ఓనర్ల ఆత్మహత్యలకు కారణమయ్యారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం గద్దె దిగే వరకు లారీ యజమానులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వాహనాలకు భారీ స్థాయిలో ఇన్సూరెన్స్ రేట్లు పెంచిన చరిత్ర బిజెపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. దేశంలో జాతీయ రహదారులపై టోల్గేట్ ఫీజులు కూడా అధికంగా పెంచుతూ రవాణా వ్యవస్థను నాశనం పట్టించిందని కేంద్ర ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల పైన రవాణా చట్టాలు కఠినంగా తయారుచేసి రాష్ట్రా ప్రభుత్వాలపై పన్నుల పేరు విదించడం ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుంటే. తెలంగాణ ప్రభుత్వం మాత్రం కరోనా టైంలో రోడ్ టాక్సీ లను రెండు విడతలు మాఫీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. లేట్ ఫిట్నెస్ చార్జీలు రోజుకు 50 రూపాయలు ఉండేదాన్ని కూడా కెసిఆర్ రద్దు పరిచారన్నారు.లారీ ఓనర్ల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరిస్తున్నందుకు ఎప్పటికీ లారీ ఓనర్లు ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. మునుగోడు బై ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని కొన్ని రాజకీయ పార్టీలు లారీ యజమానుల నాయకులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా నామినేషన్లు వెయ్యమంటున్నారని అలా వారు చేస్తే సహించమని హెచ్చరించారు. లారీ ఓనర్ల సమస్యలను ఉమ్మడిగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవడానికి మా లారీ ఓనర్లు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, కార్మికులకు, రైతులకు, సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్న దానికి లారీ ఓనర్లు మద్దతు ప్రకటిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లారీ ఓనర్ల సమస్యలు కొన్ని ఉన్నాయని ప్రభుత్వం స్పానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని చెబుతున్నారని కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు గుండు లింగన్న గౌడ్ లారీ యజమానులు సుర్వి లింగస్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, పొట్ట జంగయ్య, రాజు, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊదరి ఇస్తారి, వల్లబోతు లక్ష్మయ్య అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితమైన కారణంగా వైద్య ఖర్చుల కొరకు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునుగోడు నియోజక వర్గ టికెట్ ఆశావాహి చల్ల మల్ల కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం చేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఏ ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, ఐఎన్ టి యూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు లందగిరి భీమయ్య, ఊదరి శ్యాంసుందర్, ఊదరి నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం నాయకులు రాచకొండ భార్గవ్,వార్డు మెంబర్ ఉదరి జయమ్మ లింగయ్య, కొంతం నరసింహారెడ్డి, ఊదరి సంజీవ, ఊదరి స్వామి, ఊదరి శంకర్, ఊదరి స్వామి,ఊదరి నరసింహ, ఊదరి పోచయ్య,బద్రి పోషయ్య,జువ్వి నర్సింహ, దాసరి కిష్టయ్య,రాచకొండ కిష్టయ్య, రాచకొండ నర్సింహ, వల్లబోతు బుచ్చయ్య, వల్లబోతు నర్సింహ, వల్లబోతు స్వామి,దాసరి గణేష్,జంగం సందీప్, దాసరి శేఖర్, వల్లబోతు సంపత్, ఐతరాజు శ్రీకాంత్ ,ఐతరాజు శివ, బత్తుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మోజి గూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ వార్త మిర్రర్: ధర్మాజీగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం నిర్వహించి నూతన గ్రామ శాఖ కమిటీ యువజన కాంగ్రెస్ కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా వల్లబోతు నారాయణ , ప్రధాన కార్యదర్శిగా కొంతం జంగారెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఊదరి రవి, ప్రధాన కార్యదర్శిగా డాకోజీ సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు చెల్లమల్ల కృష్ణారెడ్డి గారు పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించడం జరిగింది కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, ఐఎన్ టి యూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు లందగిరి భీమయ్య, ఊదరి శ్యాంసుందర్, ఊదరి నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం నాయకులు రాచకొండ భార్గవ్,వార్డు మెంబర్ ఉదరి జయమ్మ లింగయ్య, కొంతం నరసింహారెడ్డి, ఊదరి సంజీవ, ఊదరి స్వామి, ఊదరి శంకర్, ఊదరి స్వామి,ఊదరి నరసింహ, ఊదరి పోచయ్య,బద్రి పోషయ్య,జువ్వి నర్సింహ, దాసరి కిష్టయ్య,రాచకొండ కిష్టయ్య, రాచకొండ నర్సింహ, వల్లబోతు బుచ్చయ్య, వల్లబోతు నర్సింహ, వల్లబోతు స్వామి,దాసరి గణేష్,జంగం సందీప్, దాసరి శేఖర్, వల్లబోతు సంపత్, ఐతరాజు శ్రీకాంత్ ,ఐతరాజు శివ, బత్తుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

10 కోట్లు దాటాయ్..

సరికొత్త మైలురాయికి డీమ్యాట్ అకౌంట్లు



ముంబై: దేశంలో డీమ్యాట్ ఖాతాలు పది కోట్ల మైలురాయిని దాటాయి. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎసడీఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సీడీఎసఎల్) తాజా డేటా ప్రకారం.. ఆగస్టు నెలలో కొత్తగా 22 లక్షలకు పైగా ఖాతాలు తెరిచారు. దాంతో మొత్తం డీమ్యాట్ అకౌంట్లు 10.05 కోట్లకు చేరుకున్నాయి. కరోనా సంక్షోభానికి ముందు (2020 మార్చి నాటికి) దేశంలో 4.09 కోట్ల డీమ్యాట్ ఖాతాలుండేవి. అంటే, గడిచిన రెండేళ్ల ఐదు నెలల్లో దాదాపు 6 కోట్ల కొత్త ఖాతాలు తెరుచుకున్నాయి. కొత్త ఖాతాదారుల్లో మెజారిటీ వర్గం యువతే కావడం గమనార్హం. పెట్టుబడి సాధనంగా ఈక్విటీలు, ఇతర సెక్యూరిటీల సాధనాలకు ఆమోదం పెరుగుతున్నదనడానికి ఇదే నిదర్శనమని మార్కెట్ వర్గాలంటున్నాయి. అయితే, ఒక వ్యక్తి ఏకకాలంలో పలు డీమ్యాట్ అకౌంట్లను కలిగి ఉండేందుకు అనుమతి ఉంది. కాబట్టి, దేశంలో డీమ్యాట్ ఖాతాల ద్వారా పెట్టుబడులు పెట్టేవారు 6-7 కోట్ల స్థాయిలో ఉండవచ్చని అంచనా. కొవిడ్ కష్ట కాలంలో ఈక్విటీల్లో మదుపు అనూహ్యంగా పెరిగింది. లాక్‌డౌన్ ఆంక్షల కారణంగా ఇంట్లో ఉంటూనే ఆర్జించేందుకు చాలా మంది స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. జీరోదా, అప్‌స్టాక్స్ వంటి నవతరం బ్రోకరేజీ సంస్థలు ఆన్‌లైన్‌లోనే కొత్త అకౌంట్ ఓపెనింగ్‌తో పాటు కేవైసీ ప్రక్రియను పూర్తి చేసే సౌకర్యాన్ని కల్పిస్తుండటం, బ్రోకరేజీ చార్జీల తగ్గింపు, స్మార్ట్‌ఫోన్ ద్వారానే ట్రేడింగ్ చేసుకోగలగడం, చౌక డేటా సేవలు కూడా ఖాతాల సంఖ్య అనూహ్యంగా పెరగడానికి దోహదపడింది. గత నెల చివరి నాటికి సీడీఎసఎల్ నిర్వహణలో 7.16 కోట్ల డీమ్యాట్ ఖాతాలుండగా.. ఆ అకౌంట్లలోని కస్టడీ ఆస్తుల (ఏయూసీ) మొత్తం విలువ రూ.38.5 లక్షల కోట్లుగా నమోదైంది. కాగా, ఎన్ఎసడీఎల్ నిర్వహణలో 2.89 కోట్ల అకౌంట్లుండగా.. వాటిలోని ఏయూసీ మొత్తం విలువ రూ.320 లక్షల కోట్లుగా ఉంది. కేవలం ఆగస్టులోనే రూ.4 లక్షల కోట్ల మేర పెరిగింది.

ఆఖరి గంటలో అమ్మకాలు సెన్సెక్స్ 49 పాయింట్లు డౌన్

ముంబై: భారత ప్రామాణిక ఈక్విటీ సూచీలు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఆఖరి గంట ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు ఎఫ్ఎంసీజీ, ఐటీ, బ్యాం కింగ్ షేర్లలో అమ్మకాలకు పాల్పడటం ఇందుకు కారణమైంది. మంగళవారం ప్రారంభ ట్రేడింగ్‌లో 320 పాయింట్ల వరకు లాభపడిన బీఎసఈ సెన్సెక్స్.. చివరికి 48.99 పాయింట్ల నష్టంతో 59,196.99 వద్ద స్థిరపడింది. ఎన్ఎసఈ నిఫ్టీ 10.20 పాయింట్లు కోల్పోయి 17,655.60 వద్దకు జారుకుంది. సెన్సెక్స్ షేర్లలో బజాజ్ ఫిన్‌సర్వ్ అత్యధికంగా 2.31 శాతం క్షీణించింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు 4 పైసలు బలహీనపడి రూ.79.82 వద్దకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు ధర ఒక దశలో 2.37 శాతం తగ్గి 93.47 డాలర్ల వద్ద ట్రేడైంది.

అంతర్జాతీయ ప్రవేశ పరీక్షలపై 'ట్యూటరూట్' ట్యూషన్లు

tutoroot
any subject, anytime, anywhere

హైదరాబాద్: ఎడ్యుటెక్ స్టార్టప్ 'ట్యూటరూట్ టెక్నాలజీస్' ఇంటర్నేషనల్ ఎగ్జామ్ ఎక్స్‌లెన్స్ సెంటర్ (ఐఈఈసీ)ను ప్రారంభించింది. అంతర్జాతీయ స్కూళ్లలో ప్రవేశాల కోసం పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ కేంద్రం ద్వారా ట్యూషన్లు చెప్పనుంది.ముందుగా సెకండరీ, సీనియర్ సెకండరీ పరీక్షలైన ఐజీసీఎస్ఈ, ఐబీడీపీలు రాసేందుకు కావాల్సిన నైపుణ్యాల బోధనపై ఐఈఈసీ దృష్టి సారించనున్నట్టు కంపెనీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యా కోర్సులు, యూనివర్సిటీల్లో ప్రవేశాల కోసం పోటీపడే విద్యార్థులకు ట్యూషన్లు అందించడానికి ఐఈఈసీ ప్రాధాన్యం ఇస్తుందని ట్యూటరూట్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు సత్యేంద్ర మంచాల తెలిపారు.

సవాళ్లు ఎదురయ్యాయ్.. అయితేనేం అందులో ఒకటిగా నిలిచాం కదా

వార్షిక నివేదికలో డిష్ టీవీ సీఈవో అనిల్

న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం(2021-22) అటు కార్పొరేట్, ఇటు బిజినెస్‌ల విషయంలో సవాళ్లు ఎదుర్కొన్నట్లు డిష్ టీవీ గ్రూప్ సీఈవో అనిల్ కుమార్ దువా కంపెనీ వార్షిక నివేదికలో పేర్కొన్నారు. అయితే సమస్యలు ఎదురైనప్పటికీ సామర్థ్యాలపై నమ్మకంతో ఆశావహంగా ముందుకు సాగినట్లు తెలియజేశారు. వెరసి దేశీయంగా కంటెంట్ డెలివరీ విభాగంలోని ప్రధాన సంస్థలలో ఒకటిగా నిలిచినట్లు వివరించారు. అతిపెద్ద వాటాదారు సంస్థ యస్ బ్యాంక్, కంపెనీ చైర్మన్ జవహర్ లాల్ గోయెల్ మధ్య న్యాయపరమైన వివాదం తలెత్తిన విషయం విదితమే. డిష్ టీవీ బోర్డులో ప్రతినిధుల అంశంపై వివాదం ఏర్పడింది. కంపెనీలో యస్ బ్యాంకుకు 24 శాతం వాటా ఉంది. గోయెల్‌తోపాటు కొంతమంది ఇతర సభ్యులను తప్పించడం ద్వారా బోర్డును పునర్వ్యవస్థీకరించమంటూ యస్ బ్యాంక్ డిమాండ్ చేస్తోంది.

భారీ జరిమానా..షాకింగ్!

న్యూఢిల్లీ: ఫేస్‌బుక్ (మెటా) సొంతమైన సోషల్ మీడియా నెట్‌వర్కింగ్ సైట్ ఇన్‌స్టాగ్రామ్‌కు భారీ షాక్ తగిలింది. తన టీనేజ్ యూజర్ల గోప్యతా నిబంధనలను ఉల్లంఘించిందంటూ ఇన్‌స్టాగ్రామ్‌కు ఐర్లాండ్ డేటా ప్రైవసీ రెగ్యులేటర్ రికార్డు స్థాయిలో 405 మిలియన్ యూరోల (402 మిలియన్ల డాలర్ల) జరిమానా విధించింది. 2020లో ప్రారంభమైన విచారణలో 13-17 సంవత్సరాల మధ్య వయస్సున్న టీనేజ్ యూజర్ల డేటాపై నిబంధనలు పాటించలేదని తేల్చింది. పిల్లల ఫోన్ నంబర్లు, ఇమెయిల్ చిరునామాలకు సంబంధించి డేటా ప్రొటెక్షన్ నిబంధనలను ఉల్లంఘించిందని డేటా ప్రొటెక్షన్ కమిషన్ ఆరోపించింది. నివేదికల ప్రకారం దాదాపు 32 బిలియన్.. 17 కోట్ల 44 లక్షల 15 వేల రూపాయలుగా ఉంటుంది. ఈ రికార్డు జరిమానాపై అప్పీల్ చేయాలని ఇన్‌స్టాగ్రామ్ యోచిస్తోందని పేరెంట్ మెటా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్ గత ఏడాది తన సెట్టింగ్‌లను అప్‌డేట్ చేసిందన్నారు. ముఖ్యంగా టీనేజర్ల వ్యక్తిగత డేటా సురక్షితంగా, ప్రైవేట్‌గా ఉంచడానికి కొత్త ఫీచర్లను లాంచ్ చేసినట్టు మెటా ప్రతినిధి తెలిపారు. ఈ జరిమానాతో విభేదిస్తున్నామనీ దీన్ని జాగ్రత్తగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు ఊరట

రుణ పత్రాలపై తగ్గుతున్న వడ్డీ రేట్లు

ముంబై: రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే రుణ పత్రాలకు గిరాకీ పెరిగింది. దీంతో వాటిపై చెల్లించే వడ్డీ రేట్లూ దిగొస్తున్నాయి. మంగళవారం జరిగిన రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి రుణ పత్రాల (ఎస్‌డీఎల్) వేలంలో వాటిపై చెల్లించే సగటు వడ్డీ రేటు 7.52 శాతానికి దిగొచ్చింది. గత వారంతో పోలిస్తే ఇది 0.15 శాతం తక్కువ. ఈ ఏడాది మే 15 తర్వాత ఎస్‌డీఎల్ రుణ పత్రాలపై వడ్డీ రేటు ఈ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా ఆరు రాష్ట్రాలు మంగళవారం ఎస్‌డీఎల్ రుణ పత్రాల వేలం ద్వారా రూ.5,900 కోట్లు సమీకరించాయి. గత మూడు వారాలుగా ప్రభుత్వ రుణ పత్రాలకు డిమాండ్ పెరిగి, వడ్డీ రేట్లు తగ్గుతున్నాయి. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం జారీచేసే పదేళ్ల కాల పరిమితి ఉండే రుణ పత్రాల వడ్డీ రేటూ 7.23 శాతం నుంచి 7.14 శాతానికి దిగొచ్చింది. కారణాలు: ప్రైవేటు సంస్థలు జారీ చేసే రుణ పత్రాలతో పోలిస్తే ప్రభుత్వ రుణ పత్రాలకు చెల్లింపుల భయం ఉండదు. ప్రస్తుతం బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆరు శాతానికి మించి చెల్లించడం లేదు. దీంతో బ్యాంకులు, మ్యూ చువల్ ఫండ్ సంస్థల నుంచి ప్రభుత్వ రుణ పత్రాలకు డిమాండ్ పెరిగింది. దీనికితోడు ఈ రుణపత్రాల సగటు కాలపరిమితి 15ఏళ్ల నుంచి 13ఏళ్లకు తగ్గింది. దీంతో అప్పుల మీద అప్పులు చేసే రాష్ట్రప్రభుత్వాలకు బాగా కలిసివస్తోంది.

డాలర్‌కు క్రిప్టోలతో చెక్!

రష్యా కొత్త ఎత్తుగడ

అమెరికన్ డాలర్ ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా సరికొత్త వ్యూహాన్ని ఎంచుకుంది. అంతర్జాతీయ వాణిజ్యంలో క్రిప్టో కరెన్సీల వినియోగాన్ని అనుమతించే దిశగా రష్యా ఆర్థిక శాఖ, బ్యాంక్ ఆఫ్ రష్యా యోచిస్తున్నాయని సమాచారం. తద్వారా ఆ దేశం క్రిప్టోలకు చట్టబద్ధత కల్పించి నట్లవుతుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యంలో క్రిప్టోల ద్వారా చెల్లింపులు అనివార్యమని బ్యాంక్ ఆఫ్ రష్యా భావిస్తున్నదని కాయిన్‌టెలీగ్రాఫ కథనం పేర్కొంది. అంతేకాదు, క్రిప్టోల నియంత్రణ విషయంలోనూ రష్యా సెంట్రల్ బ్యాంక్ వైఖరి మారిందని, ఇతర దేశాలతో వాణిజ్య లావాదేవీల్లో వాటిని సైతం అనుమతించే దిశగా ఆర్థిక శాఖతో కలిసి పనిచేయాలని నిర్ణయానికి వచ్చిందని ఆ దేశ పత్రిక టాస్ కథనం వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా, యూరప్ దేశాలు ఆర్థికపరమైన ఆంక్షలు విధించాయి. అందుకు ప్రతీకారంగా యూర్‌పకు ఇంధన సరఫరా నిలిపివేసిన రష్యా.. తమ ఎగుమతులకు రూబుళ్లలో చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038